జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# ఇసుక మాఫియాకు ఇంటింటా దోస్తులే

మొదటి పేజీ తరువాయి

కొనసాగిస్తున్నాడో ఎటు అర్థం కావడం లేదన్నారు.అంతర్జాతీయ దొంగల ముఠాతో సమానంగా ఇసుక వ్యాపారం చేయడం డబ్బుల వాటాల కోసమే అంటూ ప్రజలు తీవ్రంగా హెచ్చరిస్తున్నారన్నారు. అధికారుల వాటాలు అధికారులకు వ్యాపారుల వాటాలు వ్యాపారులకు చెల్లించబడుతున్నాక ఉన్నతాధికారుల కనుసందుల్లో ప్రభుత్వ పెద్దల కనుసందర్లో ఇసుక దందాను కొనసాగించడం పెద్ద కష్టమైన పనేమి కాదన్నారు.లెక్కకు మించిన ప్రాంతాలను,ఇసుక దిబ్బలు కలిగిన స్థలాలను ఎంచుకొని వందల, వేల,క్యూబిక్ మీటర్స్ ఇసుకను అక్రమంగా తోడేస్తున్నారన్నార న్నారు. ఉదయం అనక మధ్యాహ్నం అనక రాత్రనక మధ్య రాత్రి వేళల్లో కూడా అక్రమ ఇసుక రవాణా దందా సునాయసంగా కొనసాగుతుందని దానికి ప్రధాన కారణం ప్రభుత్వాలు ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యమేనని వివరించారు.అక్రమ ఇసుక రవాణాపై చర్యలు చేపట్టాల్సిన అధికారులు లంచాలకు మరిగి ప్రత్యక్షంగానే సహకరిస్తున్న తరుణంలో ఇసుక మాఫియాకు ఎక్కడ లేనంత రాజకీయ పలుకుబడి ఉన్నందున ప్రభుత్వ నియమాలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు ఇసుక రవాణాలు జరుగుతున్నాయన్నారు.ముఖ్యంగా ఇరిగేషన్ విభాగానికి చెందిన అధికారులైతే కన్ను మూసుకొని పని చేస్తున్నారని స్పష్టంగా కనిపిస్తుందన్నారు.తెలుగు రాష్ట్రాల్లో వేల సంఖ్యలో భవన నిర్మాణాలు అభివృద్ధి పనులు ప్రభుత్వ అధికారిక పనులు కొనసాగుతుండగా ఇసుక రవాణా సౌకర్యాలు ఏ విధంగా చేరవేయబడుతున్నాయో అధికారులకు తెలియదా అంటూ సూటిగా అడిగారు.ప్రభుత్వాలకు మంచి పేరు రావడానికి సర్వదా కృషి చేయాల్సిన అధికారులు ప్రభుత్వాన్ని మోసగించడం ప్రజల ఇబ్బందులను ప్రత్యక్షంగా చూసుకుంటూ నిస్సహాయ స్థితిలో ఉద్యోగ ధర్మాలను నిర్వహిస్తుండడం విచారకరమన్నారు.సామాన్య పోరగాళ్లను నడిరోడ్లపై విచ్చలవిడిగా శిక్షించే అధికారులు ఇసుక మాఫియాను అరికట్టడంలో మాత్రం కనీసం నిజాయితీని ప్రదర్శించకపోవడం అధికారుల గొప్పతనంగా భావించాలన్నారు.ఒకవైపు ప్రభుత్వాలు అక్రమాలపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రజల సమక్షంలో బహిరంగ సభల సమక్షంలో ఆగ్రహ వేషాలతో ప్రకటిస్తూ ఉంటుండగా ఇసుక మాఫియా దారులు కొండలను ఇసుక ప్రాంతాలను ఎంచుకొని అనుమతులు లేకుండానే విచ్చలవిడిగా ఇసుకను తోడుతూ కోట్ల రూపాయల వ్యాపారాలను కొనసాగిస్తున్నారన్నారు.ప్రతి ఇసుక క్వారీకి కొంత సొమ్ము లాగా మాట్లాడుకుని అధికారులంతా సంపూర్ణంగా సహకరిస్తుండడం చూడడానికే విరక్తిగా ఉందన్నారు.మైనింగ్ అధికారులు ఇరిగేషన్ అధికారులు కొన్ని సందర్భాలలో ప్రజల ఫోన్లకు పత్రికా ప్రతినిధుల ఫోన్లకు ఉద్యమకారుల ఫోన్లకు ప్రజాస్వామ్య రక్షణ దారుల ఫోన్లకు ఏమాత్రం స్పందించడం లేదని దానిని తీవ్రంగా పరిగణించాల్సి ఉందన్నారు.ప్రభుత్వ అధికారులు అధికారికంగా ఉపయోగిస్తున్న ప్రభుత్వ సెల్ఫోన్ నెంబర్లను సమాధానాలు తెలియజేయుటకు ఉపయోగించాల్సి ఉంటుండగా ఏ శాఖ అధికారైనా జవాబుదారితనాన్ని తిరస్కరిస్తున్నారు. ఎక్కడ చూసిన ఇసుక డంపులు ఇసుక రవాణాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయన్నారు.ప్రభుత్వ అధికారిక అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం పేదలకు ఉచిత ఇసుక సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం వల్ల పేద ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికిని ప్రభుత్వం పేరు చెప్పుకొని భూ మాఫియా ఇసుక మాఫియా విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణాలను చేస్తున్నారని దానిని ప్రభుత్వ స్థాయిలో తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.నేటికీ ప్రభుత్వ పెద్దలు ప్రభుత్వ అధికారులు గతంలో ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణాను కొనసాగించలేదని తెలివిగా సమాధానాలు చెబుతూ అక్రమ ఇసుక రవాణాను ప్రశ్నిస్తున్న వాళ్లపై దబాయింపులకు పాల్పడుతున్నారు తప్ప ఇసుక మాఫియాను కట్టడి చేసి నియంత్రించలేకపోతున్నారన్నారు.జూలైలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఇసుక మాఫియాల ఆగడాలు భూకబ్జాదారుల ఆగడాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర ప్రభావం చూపించబోతున్నాయన్నారు.గ్రామస్థాయిలో ప్రభుత్వం ఎంతటి ప్రజా ఉపయోగకరమైన పథకాల అమలు కొనసాగిస్తూ సంక్షేమ పథకాల రూపంలో ప్రజలకు అనుకున్న విధంగా న్యాయం చేస్తున్నప్పటికిని అక్రమ సంపాదనలో భాగంగా అక్రమ ఇసుక తవ్వకాలను ప్రజలు తట్టుకోలేకపోతున్నారన్నారు.పైగా కొన్ని ప్రాంతాలలోనైతే ఇసుక తవ్వకాల కోసం బాంబుల శబ్దాలతో గ్రామాలను వనికిస్తున్నారన్నారు.రాత్రంతా ట్రాక్టర్లు,ట్రక్కులు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న తరుణంలో శబ్ద కాలుష్య నివారణకు పాటుపడాల్సిన అధికారులు ఏమీ తెలియనట్లుగా మౌనంగా ఉంటుండటం వలన గ్రామాల్లోని ప్రజలురాత్రుల శబ్దాలు తట్టుకోలేక అనేక రకాలుగా వేదన పడుతున్నారన్నారు.ఇసుక మాఫియా కొనసాగిస్తున్న ఆగడాలను పసిగట్టడం కోసం తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ అనుమతులు లేకుండా తవ్వకాలు కొనసాగిస్తున్న ప్రతి చోట ఇసుక మాఫియా దారులు ఉపయోగిస్తున్న నోటుబుక్కుల ఆధారాలను తీసుకొని ఇసుక మాఫియా ఎవరెవరికి డబ్బులు చెల్లిస్తున్నారో ఆధారాలను పసిగట్టి కఠినమైన చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం తక్షణమే చొరవ చూపాలన్నారు.అధికారుల అండదండలతో రాజకీయ నాయకుల ప్రోత్సాహంతో సామాన్య ప్రజల ఉసురు పోసుకుంటున్న ఇసుక మాఫియాను అరికట్టలేని ప్రభుత్వాలు గ్రామస్థాయి ప్రజలకు సేవలు ఎలా కొనసాగించగలరన్నారు.అక్రమ ఇసుక రవాణా దారులపై ప్రశ్నిస్తూ పోరాటం చేస్తున్న వ్యక్తుల పట్ల కఠినమైన కేసులు పెడుతున్నారని ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నారన్నారు.ఇసుక మాఫియాను అరికట్టాల్సిన ప్రభుత్వాలు,ప్రభుత్వ అధికారులు మాఫియాను ప్రశ్నిస్తున్న వ్యక్తులపై కక్షగట్టడం వెనకాల ఊహించని పైస వ్యాపారం జరుగుతుందని తెలుగు రాష్ట్రాల ప్రజలు భావిస్తున్నార న్నారు .ఇంత పెద్ద స్థాయిలో కొనసాగుతున్న ఇసుక మాఫియా దందా రాజకీయ నాయకులకు ఉన్నత అధికారులకు తెలియకుండానే జరుగుతుందా అని ప్రజలు అడుగుతుండడంలో ఎలాంటి సందేహం,ఇలాంటి తప్పు లేదన్నారు.అధికారుల తీరు పట్ల స్పందిస్తున్న ప్రభుత్వం ప్రజల రక్షణ కోసం ఎప్పటికప్పుడు అధికారులను మారుస్తూ తగు చర్యలు తీసుకోవడం ప్రజాస్వామ్య రక్షణ కోసమే అంటూ అభినందించారు.అలాంటి సందర్భంలో ఇసుక మాఫియాకు సహకరిస్తున్న అధికారులను ఎందుకు వదిలేస్తున్నారు అంటూ సూటిగా అడిగారు.రాజకీయ నాయకుల హస్తం గనుక ఉన్నట్లయితే తక్షణమే నాయకులపై చర్యలు చేపట్టాలన్నారు.ప్రభుత్వానికి సరైన గుర్తింపు రావాలంటే కఠినమైన చర్యలు తీసుకోవడంలో ఎక్కడ వెనకాడకూడదన్నారు.తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిపై గ్రామస్థాయిలో ప్రజలకు విశ్వాసం ఉన్నప్పటికీ అధికారులు నాయకులు భూమాఫియా ఇసుకమాఫియాదారులు కొనసాగిస్తున్న అక్రమాల దందా వల్ల ప్రజలకు సీఎంపై విశ్వాసం తగ్గిపోతుందన్నారు.ఆంధ్రప్రదేశ్లో నైతే యధారాజా తథా ప్రజా అన్న విధంగా రాష్ట్ర మొత్తం అక్రమాలతో నిండిపోతూ ప్రజాసేవను పూర్తిగా మర్చిపోయారన్నారు.మొద్దు బారిన నాయకులకు ఎన్ని చెప్పినా శుద్ధ దండుగేనన్నారు.ఇకనైనా ప్రజల మేలు కోరుకోవలసిన ప్రభుత్వాలు కనీసం ప్రధాన ప్రాంతాల్లోనైనాకఠినమైన చర్యలు చేపట్టి ఇసుక మాఫియాకు కళ్లెం వేయాలని తెలుగు రాష్ట్రాల ప్రజల తరఫున ప్రభుత్వాలను అడుగుతున్నారు.

## జై భీమ్ సంస్థ చైర్మన్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి






**సామాన్యుల ఆశయాల కోసం పోరాడుతున్న డాక్టర్ బరిగెల శివ**
**ఆప్తులు,మిత్రులు,సహచర జిమ్ సెంటర్ స్నేహితులు పుట్టినరోజు వేడుకలు జరిపారు**
**పలు ప్రాంతాల్లో జరిగిన జన్మదిన వేడుకలు**
**మహనీయుల జ్ఞాపకార్థాన్ని బలపరిచారు**
**భవిష్యత్ తరం యువతకు ఆదర్శంగా నిలుస్తున్న జై భీమ్ సంస్థల చైర్మన్**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

మంచి మనసు మంచితనం పదిమంది ఆప్తులను కలపడమే కాకుండా సమాజంలో మనమేంటో తెలియపరుస్తుంది.జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం,శుక్రవారం,హైదరాబాదులోని పలు ప్రాంతాలలో స్నేహితులు ఆప్తులు జిమ్ సెంటర్ సంబంధించిన సహచర మిత్రులు జై భీమ్ సంస్థల చైర్మన్ జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు.మహనీయుల చిత్రపటంతో జై భీమ్ పత్రికా రంగాన్ని కొనసాగిస్తున్న డాక్టర్ బరిగెల శివను మనసారా అభినందిస్తూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మిత్రులందరు ఆకాంక్షించారు.ఉన్నత అధికారుల సహకారాలు,ప్రభుత్వ పెద్దల ఆశీస్సులు స్నేహితుల సహకారం తన జీవన ప్రయాణంలో ఎల్లవేళలా ఉండులాగున జై భీమ్ సంస్థ యజమానిగా ప్రజలకు చేయుచున్న మేలు పట్ల స్నేహితులమంతా అండగా ఉంటామని పుట్టినరోజు వేడుకల సందర్భంగా కలిసి వచ్చిన మిత్రులందరికీ హామీ ఇచ్చారు.వ్యక్తిగతంగా పదింతల శక్తి కలిగిన శక్తియుక్తులతో నిరంతర పోరాటాలు చేయుచు జీవితంలో ముందుకు సాగడం ఎంతటి గగనమో ఎంతటి ఘననీయమో జై భీమ్ సంస్థల చైర్మన్ జీవితం యువతకు ఆదర్శవంతమైనదని మిత్రులు అభినందనలు తెలిపారు.భారత రాజ్యాంగ రక్షణకు ఎల్లవేళల కట్టుబడి ఉంటారని మిత్రుల సమక్షంలో జన్మదిన వేడుకల సమక్షంలో ప్రజా సంఘాలకు సామరస్యవాదులకు వివిధ పార్టీలకు ప్రభుత్వాలకు స్నేహితులకు బంధు వర్గాలకు అన్నిటికి మించి జై భీమ్ సంస్థ కుటుంబీకులకు డాక్టర్ బరిగెల హామీ ఇచ్చారు.పేద ప్రజల రక్షణను తన జీవన ఊపిరిగా భావిస్తానని తెలియజేశారు.పదిమందికి మేలు చేయడంలో లభించే అటువంటి గర్వం సమాజంలో కష్టాలు ఎదుర్కొంటూ నిలబడే వాళ్లకు మాత్రమే తెలుస్తుంది.ఈ జన్మదిన కార్యక్రమాలలో పలువురు ప్రముఖులు స్నేహితులు పాల్గొన్నారు.




## సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

**అంతా క్షణాల్లో జరిగిపోయింది**
**ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది**
**మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి**
**ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ**

**అహ్మదాబాద్,జూన్13(జై భీమ్ న్యూస్):**

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ-171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు- ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది‘ అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటు-చేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11-ఏ సీటు-లో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా.. విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.





## సత్యనారాయణ వ్రత టిక్కెట్ల ధర 200 పెంపు

**యాదగిరిగుట్ట,జూన్13(జై భీమ్ న్యూస్):**

ప్రఖ్యాత పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని దర్శనం కోసం నిత్యం వేల మంది భక్తులు తరలి వస్తుంటారు. ఇక, పండుగలు, ప్రత్యేక పర్వదినాలు, వారాంతాల్లో యాదగిరిగుట్టలో రద్దీ భారీగా ఉంటుంది. అయితే, యాదాద్రి ఆలయానికి వచ్చే భక్తుల్లో ఎక్కువ మంది ఇక్కడ సత్యనారాయణ స్వామి వ్రతం చేయించుకోవడానికి ఆసక్తి చూపిస్తారు.ఈ క్రమంలో ఆలయ దేవస్థానం అధికారులు నరసింహస్వామి భక్తులకు షాక్ ఇచ్చారు. వ్రతం టికెట్ ధరను భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. యాదగిరిగుట్ట దేవాలయంలో నిర్వహించే సత్యనారాయణ స్వామి వ్రతం టికెట్ ధరలను పెంచుతూ ఈవో వెంకట్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటి వరకు యాదాద్రిలో వ్రతం టికెట్ ధర రూ. 800గా ఉండగా.. దాన్ని ఇప్పుడు రూ. 1000కి పెంచారు. సత్యనారాయణ స్వామి వ్రతం విషయానికి వస్తే.. అన్నవరం తర్వాత ఎక్కువగా యాదగిరిగుట్టలోనే వ్రతాలు చేయించుకుంటారు. ఇప్పుడీ టికెట్ రేటు పెంచడంపై భక్తులు ఆగ్రహంచెందారు. ఇప్పటివరకు టికెట్ తీసుకుంటే.. భక్తులకు పూజా సామగ్రిని ఇచ్చేవారు.. ఇక, ఇప్పటి నుంచి ఈ టికెట్ మీద భక్తులకు పూజ సామగ్రితో పాటుగా స్వామివారి శేష వస్త్రాలు అలాగే, సత్యనారాయణస్వామి విగ్రహ ప్రతిమ కూడా అందజేయనున్నారు. పెరిగిన టికెట్ ధరలు వెంటనే అమల్లోకి రానున్నాయి.

